జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 14 | మార్చి | 2026 ◆ పేజీలు : 6



# మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో మామిడి మొక్కలు నాటిన ఏసీపీ సారంగపాణి



**మధిర ప్రజాజ్యోతి** రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏసీపీ సారంగపాణి ఆధ్వర్యంలో మామిడి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు. చెట్లు నాటడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని

మిగతా 2 లో...



# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు

## రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎల్.పి.జి.గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ సచివాలయంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు,పోలీస్ కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్.పి.జి. గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్దాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా

మిగతా 2 లో...

# నిరుపేదల ఆరోగ్యమే లక్ష్యం... ఎమ్మెల్యే రాగమయి



### రుద్రాక్ష పల్లిలో ఫ్రైడే డ్రై డే

**సత్తుపల్లి మార్చి13(ప్రజాజ్యోతి ):** నిరుపేదల ఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామపంచాయతీ లో గల బాసారం, కొమ్ముగూడెం, తోగూడెం,సత్యం పేట, రంగాపురం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు,వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యురాలు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న గ్రామ ప్రజలకు తానే స్వయంగా వైద్య పరీక్షలు చేసి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రజా ప్రణాళిక లో భాగంగా 99 రోజులు సందర్భంగా అక్కడే ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆ గ్రామ ప్రజలకు పరిశుద్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలి అని,అందరికీ అన్ని విధాలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మి,

మిగతా 2 లో...

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశము చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య

- డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం
- ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమం
- సీసీ రోడ్ల శంకు స్థాపన కార్యక్రమం




**కామేపల్లి ప్రజా జ్యోతి :** కామేపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరై లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులతో సామూహికంగా గృహప్రవేశం చేసి వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది మంత్రి గారు మాట్లాడుతూ

మిగతా 2 లో...

# ఇఫ్తార్ విందులో ఖుషి గా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్



**ఖమ్మం వైరా: మార్చి 13 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధి మసీదులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ ఇందులో వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని తెలియజేశారు. వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. తాను వైరా నియోజకవర్గంలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తానని, అదేవిధంగా వారి కష్ట సుఖాల్లో తోడుంటానని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులందరికీ

మిగతా 2 లో...

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి...)

జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్లు ఇదే విధంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్.పి. లు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్




కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో పంటలు ఎండి పోకుండా సాగునీరు సరఫరా పై ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ,యాసంగి ధాన్యం సేకరణకు గన్నీలు, ధాన్యం నిల్వకు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.జిల్లాల్లో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు.రాష్ట్రంలో పామాయిల్ సాగుకు జిల్లాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 4.96 లక్షల ఎల్. పి.జి. కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉందని, సాగు నీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని అన్నారు. ధాన్య సేకరణ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఇర్రిగేషన్ ఎస్ఇలు ఎం.వెంకటేశ్వర్లు,వాసంతి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఇర్రిగేషన్ ఇ ఇ అననీయ, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యమే లక్ష్యం... ఎమ్మెల్యే రాగమయి




(మొదటి పేజీ తరువాయి...)

ఎంపీడీవో చిన్న నాగేశ్వర రావు, వైద్యులు స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,హలవత్ అర్జున్, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, దామోదర్ రావు, భారత్ కుమార్, వార్డు మెంబర్లు రమేష్,స్వప్న,గంట కేశవ, బుచ్చి బాబు, గంప మధు, వసంతరావు, ఆంగోతు వెంకటేశ్వరావు, ప్రతాప్, పుల్లారావు, పాషా, బోడా ప్రతాప్, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశము







(మొదటి పేజీ తరువాయి...)

రాబోవు రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఇస్తామని ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మరియు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మరియు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు వారి చేతుల మీదుగా డబల్ బెడ్ రూమ్ పట్టాలను పంపిణీ చేయడం జరిగింది మరియు మండలంలో పలు గ్రామపంచాయతీలో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి రామ్ చరణ్ రెడ్డి మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ ధనియాకుల హనుమంతరావు మద్దినేని రమేష్ బాబు లక్ష్మయ్య కామేపల్లి మండల ఎమ్మార్వో ఎండిఓ హౌసింగ్ ఏఈ పండితాపురం గ్రామ సర్పంచ్ ముచ్చర్ల గ్రామ సర్పంచ్ వివిధ గ్రామాల నాయకులు వార్డు సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫొటో గ్రాఫర్ కు ఆర్థిక సాయం అందజేత



**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** ఖమ్మం టౌన్ ఫోటోగ్రాఫర్,రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యుడు రాము,వ్యక్తికి యాక్సిడెంట్ అయ్యి ఫేస్ కి సర్జరీ చేయటం కోసం అతని ఆర్థిక పరిస్థితి బాగా లేనందువల్ల ఫోటోగ్రాఫర్లు వారి వంతుగా తోచనా సహాయంతో ఫోన్ పే ద్వారా మిత్రులందరినీ సహాయం కోసం అర్థించడం జరిగింది... జమ చేసినటువంటి తోటి ఫోటోగ్రాఫర్ కి ఆపద అనే తెలియగానే సకాలంలో స్పందించి, సహాయం చేయడం జరిగింది. రాము సర్జరీ అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం 66000 వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ సంఘం ఐక్యతతో సహాయం పెద్ద మనసుతో స్పందించి సహాయం చేసిన ఫోటోగ్రఫీ మిత్రులు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అండగా ఉంటారని. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ది ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ఆపదలో ఉన్న తోటి ఫోటోగ్రాఫర్లను ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట .కోశాధికారి తిరుపతిరావు ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులు రఘు, టౌన్ అధ్యక్షులు శ్రీనివాసరావు ,సుధాకర్ రావు బండారి శేషగిరి,(ఖమ్మం టౌన్ సలహాదారులు ) తిరుపతి రావు ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు..

## మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో మామిడి మొక్కలు నాటిన ఏసీపీ సారంగపాణి

(మొదటి పేజీ తరువాయి...)

అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ మధు టౌన్ సిఐ రమేష్ ఎస్సైలు లక్ష్మీ భార్గవి, రమేష్,వెంకన్న, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఖుషి గా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్

(మొదటి పేజీ తరువాయి...)

రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాములు, పల్లపు కొండలు, ప మ్మి అశోక్, పాలేటి నరసింహారావు, వేముల రత్నాకర్, షేక్. సొందు సాహెబ్, మసీదు కమిటీ అధ్యక్షులు. షేక్. నాయిబ్ రసూల్, కార్యదర్శి షేక్ అబ్దుల్ రహమాన్, యువజన అధ్యక్షుడు. షేక్ మహమ్మద్ రిజ్వాన్, ఎంఆర్ఓ పాల్గొన్నారు"

## బొడ్రాయి, ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ

- **హాజరైన మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి బానోత్ హరిప్రియ**



**కామేపల్లి ప్రజాజ్యోతి:** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామపంచాయతీలో గల బొడ్రాయి మరియు ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగకు హాజరైన శ్రీమతి బానోతు హరిప్రియ నాయక్ మరియు ముచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ జాటోతు లూసి ముచ్చర్ల గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ ప్రజల సహకారంతో భారీ ఎత్తున బోనాల పండుగను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రజలు ముఖ్యంగా ఆడవాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొని పండగను ఘనంగా బోనాలను అమ్మవారికి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజించడం జరిగింది మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మరి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- వైరా ఏసిపి ఎస్.సారంగపాణి



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్రమ రవాణా ప్రభుత్వ నిబంధనలకు లోబడి రవాణా చేయాలని అలాకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే అట్టి ఇసుక ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఏసిపి సారంగపాణి తెలిపారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ మధిర ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే సతపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రాష్ డ్రైవింగ్ చేసిన త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేసిన లైసెన్స్ ఆర్ సి హెల్మెట్ లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపిన అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. అదేవిధంగా వైరా డివిజన్ పరిధిలోని గంజాయి తాగిన అమ్మకాలు చేపట్టిన అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. ఇసుక అక్రమ రవాణా జరిగే సమాచారాన్ని ప్రజలు ఇస్తే సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషం ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు. ముందుగా ఇసుక రవాణా చేసే వారితో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు ఇవ్వటం జరుగుతుందని ఆ తర్వాత ఇసుక అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మధిర సీఐలు మధు రమేష్ రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

## అభివృద్ధిలో నేను సైతం

- ఎంపీడీవో పి, శ్రీనివాసరావు



**కారేపల్లి, మార్చి 13, ప్రజా జ్యోతి:** ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో ని వీధుల వెంట, ప్రభుత్వ కార్యాలయాల వెంట, గ్రామంలోని ఇంటింటి పరిశుభ్రత చేసే దానిలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ నిమిత్తం ఎంపీడీవో పి.శ్రీనివాసరావు గ్రామానికి వచ్చి సర్పంచ్,కార్యదర్శి, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు చేస్తున్నటువంటి చెత్తను తొలగించే కార్యక్రమంలో ఎంపీడీవో కూడా నేను సైతం అంటూ చెత్తాచెదారం తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టింది. ఇందులో ప్రతి ఒక్క గ్రామస్థాయి అధికారి,మండల సాయి అధికారులు, గ్రామస్తులు కలిసికట్టుగా పాల్గొని వారి గృహాలను, రోడ్లను, ప్రభుత్వ కార్యాలయంలను పరిశుభ్రంగా ఉంచుకునే దాంట్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, కార్యదర్శి కే. అనూష, అంగన్వాడి టీచర్లు విజయ, నాగమణి, లక్ష్మి , ఆశా వర్కర్ ఉమా, మల్టీపర్పస్ వర్కర్లు నాగేష్, పాషా, లక్ష్మణ్, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## ముగిసిన రైతు శిక్షణ తరగతులు



**నేలకొండపల్లి, మార్చి 13 ప్రజా జ్యోతి :**స్థానిక రైతు వేదిక లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రైతు శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వ్యవసాయం సాగు లోని నూతన పద్ధతులు మెళుకువలు వాటి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... వ్యవసాయం లో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను అనుసరించాలని సూచించారు. రైతాంగం విచక్షనారహితంగా మందులు వాడొద్దని సూచించారు. సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు. వాటి వలన కలిగే . ప్రయోజనాలను పొందాలని సూచించారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని సేంద్రియ సాగు ను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారిణి అరుణజ్యోతి, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు అవినాష్, దుర్గాభవాని, అరవింద్, శిరిషా, ఈశ్వరీ, ధాత్రి రైతు ప్రతినిధులు సూరేపల్లి ప్రేమ్కుమార్, బాజా నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, బొనగిరి కిరణ్, బల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

- టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు.



**నేలకొండపల్లి, మార్చి 13 ప్రజా జ్యోతి :**వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...గత 8 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపిచారు. భూ నిర్వాసితులకు 100 గజాల స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక కాలనీగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. పట్టాలు ఇచ్చిన వారిలో సమగ్ర విచారణ నిర్వహించి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఏ రాజకీయ పార్టీల నాయకుల పైరవీలకు తావు ఇవ్వకుండా అర్హత లను పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. వెలుగుమట్ల భూ పంచాయతీలో పెట్టిన అక్రమకేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. భూదాన్ ట్రస్టు ఇచ్చిన పట్టాలకు విలువ లేకుండా ద్వంసం చేయటం దారుణం అన్నారు. పేదలను నమ్మించి మోసం చేసిన పైరవీకారుల ను గుర్తించి వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు టీజెఎస్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి వెంకటరాములు, నామవరపు అచ్చయ్య. బీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారిగా నేడు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చెన్న.మురళీమోహన రావుకి అభినందనలు

- టీఎస్ యుటిఎఫ్ మధిర మండల నాయకులు



**మధిర ప్రజా జ్యోతి** అక్షరాస్యత, విద్యారంగ అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉండే మధిర మండలానికి మండల విద్యాశాఖ అధికారిగా నూతనంగా నేడు బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిపురం ప్రధానోపాధ్యాయులు చెన్న మురళీమోహన్ రావు కి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ పక్షాన జిల్లా, మండల నాయకులు షేక్ నాగూర్ వలి, ఏ వినోద రావు, బండారు నాగరాజు, షేక్ ఇబ్రహీం, కాజా సునీత, బి చెన్నయ్య లు ప్రత్యక్షంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యారంగ అభివృద్ధి లో భాగంగా ఉపాధ్యాయ సంఘం గా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, మండల వనరుల కేంద్రం విద్య అభివృద్ధికి కేంద్రంగా మారాలని వారు ఆకాంక్షించారు.శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన చెన్న మురళీమోహన్ రావు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిబిఎంఎస్ రాణి, వూట్ల కొండలరావు, మల్ల రాజు, షేక్ లాల్ అహ్మద్, బొబ్బిళ్ళపాటి రమేష్ బాబు డి మహేంద్ర కుమార్, చెడే రాణి, కే హేమామాలిని, షేక్ హసీనా బేగం, కొత్తపల్లి ప్రమీల, జె విజయ, దైవం భీమ శంకరరావు, కంచిపోగు ఆదాము, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, జల్లా విశ్వనాథం, వేల్పుల సాంబయ్య, వూట్ల శంకర్ రావు, ఎం విజయ్ కుమార్, పోతినేని రాజేష్, చిలక ఆనంద్ సునీల్ కుమార్, కమర్తపు వెంకటేశ్వర్లు, కే కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## సింగరేణి లో కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలి

- జి.యం కి వినతి పత్రం అందించిన ఐఎన్ టి యూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి మార్చి 13(ప్రజా జ్యోతి)** సెక్రటరీ జనరల్ మినిమం వేజెస్,చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు వేసవికాలం ముందుగా రావడం, ఎండలో ఎక్కువగా ఉండటంతో సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఐ.ఎన్.టి యూ.సీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి వినతి పత్రం అందించారు. సత్తుపల్లి ఏరియా లో విధులు నిర్వహిస్తున్నటు వంటి జె వి ఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, జె వి ఆర్ సి ఎచ్ పి మరియు మిగిలిన డిపార్ట్మెంట్ లో ఉన్నటువంటి ఉద్యోగులకు ఎండ తీవ్రత దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే క్వారీ లో రెస్ట్ షెల్టర్లపై చల్లగా ఉండుట కొరకు పైన గడ్డి(తుంగ) వేయాలి , అన్ని రెస్ట్ షెల్టర్ లో త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూడాలని,అలాగే అన్ని చోట్ల కూలర్లు ఏర్పాటు చేయాలని, స్థానిక జనరల్ మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఐ వి రెడ్డి, సీతారామరాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల తో సొంతింటి కల నేరవేరుతుంది

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని

**నేలకొండపల్లి, మార్చి 13 ప్రజాజ్యోతి :**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పేదల సొంతింటి కల నేరువేరుతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జంగిలి ప్రసాద్–చైతన్య లబ్దిదారుల ఇందిరమ్మ గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఏళ్ల తరబడి సొంత గూడు లేక అనేక అవస్థలు పడ్డారని అన్నారు. పదేళ్ల పాటు ఒక్క ఇంటిని కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యస్పదంగా మారిందని పేర్కొన్నారు. అనేక, మంది పేదలు నేడు సొంత ఇంటిలో సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. లబ్దిదారులు ప్రభుత్వం కు రుణ పడి ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్. కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు. జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, సోమనబోయిన సాయినవీన్, జంగిలి శ్రీను, వాకదాని బ్రహ్మం, పెరిమల కృష్ణ పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా నేరుగా నన్ను సంప్రదించండి

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** మధిర మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపై అధికారులు ప్రేత్యేక ద్రుష్టి సారించి శాశ్వత పరిస్కారం చూపాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధిర మున్సిపాలిటీ ఇల్లందరపాడులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి చైర్మన్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించారు.మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇల్లందులపాడు వ్యాప్తంగా ఉన్న కాల్వలను శానిటేషన్ సిబ్బంది శుభ్రపరిచారు.అదే విధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా చైర్మన్ సుజాత రామనాథం మాట్లాడుతూ,పరిశుభ్రతే ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను శుభ్రం చేయించడం ద్వారా దోమల బెడద తప్పుతుందని చెప్పారు.మున్సిపాలిటీ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు అనునిత్యం నిర్వహిస్తూ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,ఇందుకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు.మధిర మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా ప్రజలు తనను నేరుగా సంప్రదించాలని,ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, సామినేని రామనాథం,వాసిరెడ్డి నాగేశ్వరావు,కోట డేవిడ్, తాళ్లూరి రాధా కుమార్, బోడెపుడి గోపి,నంద్రు శ్రీనివాసరావు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ మురళీమోహన్ రావు కి శుభాకాంక్షలు

- పి ఆర్ టి యు మధిర మండల శాఖ




**మధిర ప్రజా జ్యోతి** మండల విద్యాశాఖ అధికారిగా సుదీర్ఘకాలం పాటు పని చేసి ఇటీవల రిటైర్డ్ అయిన వై ప్రభాకర్ స్థానంలో మధిర మండల ఇన్ చార్జి ఎంఈఓ గా జిహెచ్ఎస్ సిరిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నా మురళీమోహన్ రావు ని నియమిస్తూ విద్యాశాఖ అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు ఆయన ఎంఆర్సి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో మధిర మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ పేర్కొన్నారు అపార అనుభవం కలిగిన మురళీమోహన్ రావు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. వారికి సంఘ పరంగా సంపూర్ణ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్ రాష్ట్ర బాధ్యులు డి.వెంకటేశ్వర రావు షేక్ మదార్ నాయకులు కొలగాని ప్రసాదరావు పిల్లి నరసింహారావు ఎండి. జమీర్, తెల్ల మేకల శ్రీనివాసరావు, టి.అజయ్ కుమార్ డి.శ్యామలరావు చేడే సతీష్ ఆర్వి సత్యనారాయణ జి .రామ చంద్రా రెడ్డి డి.లింగయ్య, రుద్ర పోగు శ్రీను మర్రి కృష్ణయ్య, వి .కృష్ణా రెడ్డి అరుణ శ్రీ, సునీత తదితరులు ఉన్నారు.

## జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- సరిపోను వంట గ్యాస్ నిల్వలు
- ప్రజలు ఎటువంటి ఆందోళన చెందొద్దు
- జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాలో సరిపోను గృహావసరాల వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని,ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ,అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ఈ దిశగా అధికారులు, గ్యాస్ డీలర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.గ్యాస్ కొరత ఉందని, అవసరం లేకున్నా బుకింగ్ చేసుకోవడం, ఆందోళన చెందడం వద్దని అన్నారు.జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుంటాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లకు కొరత లేదని సమావేశం లో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు.ఎల్.పి.జి. గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు,విద్యాసంస్థలు,విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అంగన్వాడీలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు వుండవద్దని తెలిపారు.శుక్రవారం హోటళ్ళు, రెస్టారెంట్ లు తనిఖీ చేసి గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 6ఏ కేసులు నమోదు చేసినట్లు, 18 సీలండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గృహావసరాల గ్యాస్ దుర్వినియోగం, బ్లాక్ మార్కెట్ చేస్తే సహించేది లేదని, ఎస్మా యాక్ట్ ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు.ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, జిల్లా ఇంచార్జ్ రవాణాధికారి శ్రీనివాసరావు,ఆయిల్ సంస్థల ప్రతినిధులు, అ ధికారులు, త దిత రులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం



**సత్తుపల్లి మార్చి13(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంతంగి మారుతి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె.వి. కృష్ణారావు, జిల్లా అధ్యక్షుడు బత్తిని మధు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ ఈ నెల 15న నిర్వహించనున్న విద్యార్థి ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షుడు బత్తిని మధు గౌడ్ మాట్లాడుతూ, బీసీ కుల గణన కోసం ఈ నెల 23న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు అధ్యక్షులను నియమించినట్లు ప్రకటించారు.సత్తుపల్లి మండలం అధ్యక్షుడిగా దేవల్ల కొండలరావు, వేంసూరు మండలం అధ్యక్షుడిగా చెల్లు మణికంఠ, పెనుబల్లి మండలం అధ్యక్షుడిగా పుచ్చకాయల శ్రీను, కల్లూరు మండలం అధ్యక్షుడిగా మరీదు మురళి గౌడ్, తల్లాడ మండలం అధ్యక్షుడిగా ఎనీక శ్రీనివాసరావును నియమించారు. అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా తెలగరపు సతీష్ కుమార్‌ను నియమించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్వర చారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు యాదవ్, జిల్లా గౌరవ సలహాదారు పద్మాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు మక్కల వెంకన్న, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రాసాల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చిన్నంశెట్టి వెంకట రామకృష్ణ, కోశాధికారి గునిగంటి వీరన్న, జిల్లా కార్యదర్శి కుందారపు సుధాకర్, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం కార్యకర్తలు సంఘం బలోపేతానికి కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం... ఎంఈఓ రాజేశ్వరరావు

- ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ అధికారులు
- అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచన



**సత్తుపల్లి మార్చి13(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మండల వ్యాప్తంగా నేటి నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పదో తరగతి పరీక్షల నిమిత్తం విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది అని విద్యార్థులు అర గంట ముందు గానే (ఉదయం 8.30 గంటల వరకు )పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు తెలిపారు.సత్తుపల్లి మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండలంలో 6 సెంటర్లు కేటాయించారు. సత్తుపల్లి పట్టణంలోని జ్యోతి నిలయం పాఠశాలలో 119 మంది, సత్తుపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు 280 మంది, సత్తుపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు 190 మంది, ప్రైవేట్ విద్యార్థులు 35 మంది,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సత్తుపల్లి నందు 285 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్టీఆర్ నగర్ సత్తుపల్లి నందు 180 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగారం నందు 144 మంది మొత్తం 1233 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు మండల వ్యాప్తంగా రాయబోతున్నారని ఎంఈఓ తెలిపారు.

## ప్రాథమికోన్నత పాఠశాల అడ్మిషన్స్ కొరకు క్యాంపనింగ్

**వేంసూర్ మార్చి 13 ప్రజాజ్యోతి** ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యాచరణలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల నమోదు కొరకు శుక్రవారం వేంసూర్ మండలం భీమవరం గ్రామ సర్పంచ్ వంట్లా రమేష్, ఉపసర్పంచ్ కొండపల్లి రాంబాబు, 8 వ వార్డు మెంబర్ వంట్లా రాంబాబు, గ్రామ పంచాయతీ సెక్రటరీ చీకటి చైతన్య తో కలిసి యం పి యు పి ఎస్ భీమవరం పాఠశాల ఉపాధ్యాయులందరు గ్రామంలోని బడి ఈడు పిల్లల తల్లి దండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలను, మౌలిక వసతుల గురించి వివరించి వారి పిల్లలను యం పి యు పి యస్ భీమవరం పాఠశాలలో చేర్పించ వలసిందిగా కోరడం జరిగింది. తల్లిదండ్రులు అందరూ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు



# కేర్ హాస్పిటల్ హైదరాబాద్ సహకారంతో విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ స్కానింగ్ శిబిరం

- యువ ఫౌండేషన్ మరో బృహత్తర ముందడుగు
- వందలాది మంది చిన్నారులకు ఉచిత హృదయ స్కానింగ్ శిబిరం
- డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ డాక్టర్ ప్రశాంత్ పాటిల్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తూ, ఆపదలో ఉన్న పేదలకు అభాగ్యులకు అండగా నిలుస్తున్న యువ ఫౌండేషన్ మరో కీలక అడుగు వేసింది. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూరపాటి చిన్నపిల్లల ఆసుపత్రి వేదికగా నిర్వహించిన "ఉచిత శిశువు హృదయ స్కానింగ్ శిబిరం" విజయవంతంగా ముగిసింది.

**శిబిరంలోని ముఖ్యాంశాలు:**
సేవా భాగస్వామ్యం: కేర్ హాస్పిటల్ హైదరాబాద్ సహకారంతో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది.
**ఉచిత పరీక్షలు:** 100 మందికి పైగా చిన్నారులకు ఉచిత కన్సల్టెన్సీతో పాటు, ఖరీదైన 2D ఎకో (2D Echo) స్కానింగ్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు.
**నిపుణుల పర్యవేక్షణ:** ప్రముఖ వైద్యులు పిల్లల గుండె సంబంధిత సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, తల్లిదండ్రులకు అవసరమైన సలహాలు అందించారు.
**పిల్లల్లో గుండె సమస్యల గుర్తింపుపై అవగాహన:** ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, చిన్నారుల్లో గుండె సంబంధిత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ క్రింది లక్షణాలు ఉన్న పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు:
**శ్వాసకోశ ఇబ్బందులు:** శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా శ్వాస వేగంలో మార్పులు ఉండటం.
**ఇన్ఫెక్షన్లు:** శ్వాస నాళాలలో మాటిమాటికీ ఇన్ఫెక్షన్లు రావడం.
**చర్మం రంగు మారడం:** పిల్లలు ఏడుస్తున్న సమయంలో చర్మం, పెదవులు లేదా గోళ్లు నీలి రంగులోకి మారడం (Cyanosis) గుండె సమస్యకు ప్రధాన సూచన.
**హృదయ స్పందన:** అసాధారణమైన హృదయ స్పందనలు లేదా గుండె లయలో తేడాలు ఉండటం.
**యువ ఫౌండేషన్ ప్రతినిధుల స్పందన:** పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన వైద్యం అందాలనే ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు యువ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. సుమారు 100 మందికి పైగా లబ్ధి చేకూరడం తమకు ఎంతో తృప్తిని ఇచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రసాద్ ప్రకాష్ రావు పాటిల్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ బ్రహ్మకుమార్, డాక్టర్ సాదిన్ సిద్ధార్థ, డాక్టర్ అనిల్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత మున్సిపాలిటీ చైర్మన్




**కల్లూరు, మార్చి 13: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించండని కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నేపథ్యంలో శుక్రవారం నోడల్ స్పెషల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిశంకర్, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డి,తో కలిసి కల్లూరు (3 వ వార్డు)లో పర్యటించారు.ఈ సందర్భంగా చైర్మన్ డ్రైన్ వ్యవస్థను పరిశీలించి, శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రపరచడం , పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. త్రాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యంపై శాశ్వత పరిష్కారాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూస్తాము. మున్సిపాలిటీ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించి మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దాసరి సుధారాణి, స్థానిక నాయకులు బంక బాబు, సేలం కృష్ణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు , ఏఈ సురేష్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 102 సంవత్సరాలవృద్ధురాలు మృతి

- భరణిపాడు గ్రామంలో పర్స మంగమ్మ అనే కురు వృద్ధురాలు మృతి



**వేంసూర్ మార్చి 13 ప్రజాజ్యోతి** మనిషి సగటు జీవితం సుమారు 70 మరియు 80 అది కూడా అనారోగ్యం తో ఉంటుంది విచిత్రంగా భరణిపాడు గ్రామంలో పరసా మంగమ్మ అనే వృద్ధురాలు 102 సంవత్సరాలు బ్రతికి గురువారం సాయంత్రం మృతి పొందింది ఆమె చివరి జీవితం వరకు చాలా ఆరోగ్యం తో జీవించింది అని గ్రామస్తులు చెప్పుకొచ్చారు మాములుగా మనిషి 70 సంవత్సరం బ్రతకటమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో 102 వసంతాలు పూర్తి చేసుకొని మరణించిన మంగమ్మకు గ్రామ ప్రజలుశుక్రవారం నివాళులు అర్పించారు.

# ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేసిన కొనకళ్ళ సుధ



**సత్తుపల్లి మార్చి 13 (ప్రజా జ్యోతి)** పవిత్ర రంజాన్ మాసాన్ని పుర స్కరించుకొని, సత్తుపల్లి లోని గాంధీ నగర్ కాలనీలో పేద,వృద్ధ మహిళలకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ళ సుధారాణి శుక్రవారం 60 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధ మహిళ లు చీరలు కొనుక్కో లేని స్థితిలో సాధారణంగా ఉంటుంటారు, కాబట్టి పండుగకు తమ ట్రస్ట్ తరపున చీర ఇస్తే వారికి కాస్తంత సంతోషాన్ని అందించిన వారము అవుతాము అని అన్నారు. పేద వృద్ధ మహిళలంతా సుధారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన 15 వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి గోవింద్



**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ 15వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి గోవింద్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు,పరిశుభ్రత పరిస్థితులను ఆమె పరిశీలించారు.పిల్లల ఆరోగ్యం, పోషణ,విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని రాజేశ్వరితెలిపారు.చిన్నారులకు నాణ్యమైన ఆహారం మరియు సరైన సంరక్షణ అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలతో మాట్లాడి వారికి ప్రేమగా ముచ్చటిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.వార్డ్ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి గోవింద్ తెలిపారు.

# ముస్లింలకు ప్రభుత్వ రంజాన్ తోఫా పంపిణీ



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ప్రతి ఏడాది రంజాన్ పండుగను పురస్కరించుకొని అందించే రంజాన్ తోఫాbకార్యక్రమాన్ని శుక్రవారం పట్టణ పరిధిలో నిర్వహించారు. 13వ వార్డు పరిధిలోని ముస్లిం కాలనీలో మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోన ధనికుమార్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్ చేతుల మీదగా పంపిణీ చేశారు. వార్డులో ముస్లిం బజార్లో జెండాల చెట్టు వద్ద పేద ముస్లిం కుటుంబాలకు చెందిన వారికి రంజన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,ఎంపీడీవో వెంకటేశ్వర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శిరీష, జి పి ఓ లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం ఐక్య సంఘ సభ్యులు, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ముస్లిం ఐక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు హాజరువుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు

- యరమల పూర్ణ చంద్రారెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి జరుగుతున్న పదవ తరగతి (ఎస్ ఎస్ సి) వార్షిక పరీక్షలకు హాజరువుతున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం, ఆందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఇప్పటివరకు చేసిన కృషిపై నమ్మకం ఉంచుకుని ప్రశాంతమైన మనస్సుతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు.పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులు, గురువులు మరియు రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని యరమల పూర్ణచంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## బొడ్రాయి,ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగకు హాజరైన మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ



**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామపంచాయతీలో గల బొడ్రాయి, ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగకు హాజరైన శ్రీమతి బానోతు హరిప్రియ నాయక్, ముచ్చర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ జాటోతు లూసి ముచ్చర్ల గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ ప్రజల సహకారంతో భారీ ఎత్తున బోనాల పండుగను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రజలు ముఖ్యంగా ఆడవాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొని పండగను ఘనంగా బోనాలనుఅమ్మవారికి సమర్పించి,ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు ప్రాధాన్యం

- **16వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు బాబు.**




**మధిర ప్రజా జ్యోతి** ప్రజా పాలనలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 16వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు బాబు ఆధ్వర్యంలో వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులోని రోడ్లు, డ్రైనేజీలను శుభ్రపరచే పనులు చేపట్టారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా రోడ్లు, కాల్వలను పరిశుభ్రంగా ఉంచడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొని పరిశుభ్రత పనులకు సహకరించారు.వార్డును పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతు కృషి కొనసాగిస్తామని వెంకట నాగేశ్వరరావు బాబు తెలిపారు.

# యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ ముసుగు

- **నిరుపేదల నుంచి 3 కోట్ల రూపాయలు వసూళ్ళు చేసిన ముఠా కోసం ముగ్గురు సీఐలతో ప్రత్యేక దర్యాప్తు బృందం**
- **వెలుగుమట్ల భూ వివాదంకు సంబంధించి ఇప్పటికి 24 కేసులు నమోదు**
- **60 మంది నిందితులు, 11 మంది అరెస్ట్**
- **అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో దురాక్రమణకు పాల్పడి, పేదలను మోసగించిన వారిపై ఫిర్యాదుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందని అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు వెల్లడించారు. యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారంతో వెలుగుమట్ల నిరుపేద బాధితుల నుంచి సుమా రు 3 కోట్ల రూపాయల వరకు వసూ ళ్ళు చేసి మోసం చేశారని ఆయన చెప్పారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు బాధితుల నుంచి వసూల్లు చేసిన డబ్బు మొత్తాన్ని రికవరీ చేసేదిశగా పోలీసు శాఖ చర్యలు చేపట్టిందన్నారు. వెలుగుమట్ల భూదా న్ భూములు ఇస్తామంటూ డబ్బు వసూల్లు చేసిన నిందితులపై జిల్లా వ్యాప్తంగా ఆరు పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు అందిన ఫిర్యాదుల మేరకు 24 కేసులు నమోదే చేసినట్లు చెప్పారు.వీటిలో స్టేషన్ల వారీగా ఖానాపురం హవేలీలో 19 కేసులు,రఘునాథపాలెం,కొణిజర్ల,చింతకాని, సత్తుపల్లి, ఏన్కూరు స్టేషన్లలో ఒక్కో కేసు చొప్పున మొత్తం 24 కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసుల్లో 60 మంది నిందితులు కాగా, ఇప్పటివరకు 11 మందిని అరెస్ట్ చేశామన్నారు. బాధితుల ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లలో తమకు అందుతున్న ఫిర్యాదుల్లో దాదాపు నిందితుల పేర్లు ఒకే విధంగా ఉన్నాయని చెప్పారు.వెలుగుమట్ల బా ధితులకు ఇచ్చిన హామీ మేరకు నిందితుల నుంచి వసూళ్ల డబ్బును రాబట్టే దిశగా చర్యలు చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగానే ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సొమ్ము రికవరీకి అవసరమైన దర్యాప్తు చర్యలు తీసుకున్నామన్నారు.బాధితుల నుంచి వసూల్లు చేసిన డబ్బుతో నిందితులు ఆస్తులు సంపాదించినా, కొనుగోలు చేసినా, వాటిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధితుల సొమ్మును రికవరీ చేసి అప్పగించే విషయంలో పోలీసు శాఖ చిత్తశుద్ధితో ఉందని వివరించారు. అరెస్ట్ అయిన నిందుతులు కొప్పెర వెంకన్న 42 సం,, నామవరం(వి), మోతె (ఎం), సూర్యాపేట కొట్టే బసు, 39 సం,, వెలుగుమట్ల ఖమ్మం. ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామం సంపంగి వెంకటాచలం 43 సం,,గోపాలపురం ఖానపురం, బల్లి శ్రీనివాసరావు, 45 సం, వినోభా నవోదయ కాలనీ బుర్ధా రాఘవపురం ఏన్కూరు మండలం తాళ్లూరి కృష్ణ 50 సం,, కవిరాజునగర్, వినోభా నవోదయ కాలనీ, వెలుగుమాట్ల ముదిగ @ బుడిగె రాములు వెలుగుమట్ల ఖమ్మం అర్బన్,మంకిడి లింగరాజు @ ఇంకిడి లింగ రాజు 66సం,, లచ్చగూడెం, గ్రామం ఏన్కూరు మండలం, ప్రస్తుతం వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం.రాచకొండ నరసింహా చారి @ చారి సహకారనగర్, భూదాన్ కాలనీ,వెలుగుమట్ల, ఖమ్మం, దండా లింగయ్య 50సం,,బోసు బొ మ్మ సెంటర్ ఖమ్మం,పోలెబోయిన ముత్తయ్య,యు సి సి ఆర్ ఐ ఎంల్ , ఆర్గనైజర్. మద్దులపల్లి (వి), కామేపల్లి మండలం. దండా లింగస్వామి ఉన్నారు.

# పలు కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య





**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కోరంకనకయ్య, ముచ్చర్ల గ్రామపంచాయతీలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి గౌరవ మంత్రిగారైన పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశం చేయడం జరిగింది. మంత్రి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమైండ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం జరిగింది.మండలంలో 12 కోట్ల 48 లక్షల రూపాయల వ్యయంతో పలు గ్రామాలలో నిర్మించినున్న బీటీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శ్రీ రామ్ చరణ్ రెడ్డి కామేపల్లి ఎమ్మార్వో ఎండిఓ హౌసింగ్ ఏఈ కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాజీ జెడ్పిటిసి మల్లిబాబు యాదవ్ ధనియాకుల హనుమంతరావు పుచ్చకాయల వీరభద్రం రాంబాబు తోటకూరి శివయ్య, నల్లమోతు లక్ష్మయ్య, పండితాపురం సర్పంచ్,తాళాగుడెం సర్పంచ్,ముచ్చర్ల సర్పంచ్,జగన్నాథరెడ్డి సర్పంచ్ ఇంజరిమడుగు సర్పంచ్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖమ్మం లో మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ఘన ప్రారంభం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది.ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు,ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు.ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహమూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున,కాసం కేదారినాథ్,కాసం శివప్రసాద్,పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం అని తెలిపారు.మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు,యువత,పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు,శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు.రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది.ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9–10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది.ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమంలో డైరక్టర్లు విశాల్,వరుణ్,కార్తిక్,అరుణ్,పనీత్,సాయి కృష్ణ పాల్గొన్నారు.



